ఈనాడు
తూర్పుగోదావరి
శనివారం 24 మార్చి 2018 .. 16 పేజీలు

# జేఎన్‌టీయూకే వీసీ రేసులో ఆచార్యులు

❑ ఏప్రిల్ 9తో ముగియనున్న ప్రస్తుత వీసీ పదవీ కాలం ❑ 28 సెర్చ్ కమిటీ సమావేశం

కాకినాడ, ఈనాడు : కాకినాడ జేఎన్‌టీయూ ఉపకులపతి పదవీ కాలం ఏప్రిల్ తొమ్మిదో తేదీతో ముగియనుంది. ప్రస్తుత వీసీ వీఎస్ఎస్ కుమార్ స్థానంలో తమకు అవకాశం కల్పించాలంటూ జేఎన్‌టీయూకేకి చెందిన నలుగురు సీని యర్ ఆచార్యులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఎవరికి అవకాశం దక్కుతుందన్నది ఆసక్తికరంగా మారింది. జేఎన్ టీయూకే నుంచి ఆచార్య సాయిబాబా, ప్రస్తుతం జేఎన్ టీయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్‌గా ఉన్న ప్రసాద్ రాజు, ఆచార్య రామలింగరాజు, ఆచార్య ఏసురత్నం తమ బయోడేటాలను పరిశీలించాలని దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. ఉపకులపతి ఎంపికకు సంబంధించి ఏర్పాటు చేసిన సెర్చ్ కమిటీ సమావేశం ఈనెల 29న జరగనుంది. అదే రోజున ముగ్గురి పేర్లను సెర్చ్ కమిటీ ఎంపిక చేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అందజేయనుందని తెలిసింది. వీరి నుంచి ఒకరి పేరును ప్రభుత్వం సిఫార్సు చేస్తూ గవర్నర్‌కు పంపనుంది. ఇలా ఉండగా ప్రస్తుతం వీసీ ఆశావహుల్లో వరంగల్ ఎన్ఐటీలో పనిచేస్తున్న ఆచార్య సీఎస్ఆర్‌కే ప్రసాద్ పేరు కూడా వినిపిస్తోంది. సాంకేతిక విశ్వవిద్యాలయం అయినందున అనంతపురం జేఎన్‌టీయూ నుంచి కూడా ఒకరిద్దరు పోటీ పడుతున్నట్లు తెలిసింది. ప్రస్తుత ఉపకులపతి వీఎస్ఎస్ కుమార్ కూడా మరో దఫా తనకు అవకాశం ఇస్తారన్న ఆశాభావంతో ఉన్నారు.

### శుద్ధిపరిచే విధానాలు లేకే

# నీటి కాలుష్యం



ప్రపంచ జల దినోత్సవంలో పాల్గొన్న వక్తలు, విద్యార్థులు

జగన్నాథపురం: జేఎన్‌టీయూలో శుక్రవారం ప్రపంచ జల దినోత్సవాన్ని నిర్వహించారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సివిల్ సెమినార్ హాలులో ఇది జరి గింది. ఈ సందర్భంగా 21 వ శతాబ్దంలో నీటి ఎద్దడి సవాళ్లకు ప్రకృతి పరమైన పరిష్కారాలను కనుగొనుట, నీటి కోసం ప్రకృతిని కాపాడే విధానం అనే అంశంపై వక్తలు ప్రసంగించారు. ముఖ్య అతిథి ప్రిన్సిపాల్ ప్రసాదరాజు మాట్లాడుతూ ఆరో గ్యమే మహాభాగ్యమని, నీరు సకల ప్రాణికోటికి జీవనాధారమని అన్నారు. ప్రతి మనిషికి రోజుకు 20 లీటర్ల నీరు అవసరమన్నారు. ప్రపంచంలో 2. 1 బిలియన్ల ప్రజలకు శుద్ధమైన నీరు అందడం లేదని , 2050 కల్లా 30 శాతం నీటి ఎద్దడి ఏర్పడ బోతోందన్నారు. 80 శాతం వృథా నీరు తిరిగి పర్యా వరణంలో కలుస్తోందని, ఆ నీటిని శుద్ధపరిచే విధా నాలు లేకపోవడం వలనే నీటి ఎద్దడి ఏర్పడుతోం దన్నారు. నేచర్ బేస్ట్ సొల్యూషన్ ద్వారా దారిద్ర్య నిర్మూలన, జీరో హంగర్, మంచి ఆరోగ్యం, మంచి నీరు, కాలుష్య రహిత వాతావరణాన్ని పెంపొందించడానికి అధ్యాపకులు, విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌యూఆర్ డైరెక్టర్ ప్రొ. వి. శ్రీనివాసులు, యూనివర్శిటీ గేమ్స్ స్పోర్ట్స్ ఆడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతి ఎం. స్వరూపారాణిలు పాల్గొన్నారు. అనంతరం ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.